epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 74 | శుక్రవారం | 19.07.2024





## అర్హులందరికీ రుణ మాఫీ

- వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు
- సమీక్ష సమావేశంలో జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

2



రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభికం చేస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా, భువనగిరి ఎంపీ చాలమ కిరణ్‌కుమార్‌రెడ్డి

# రుణవిముక్తి

- పండగలా రుణమాఫీ పథకం ప్రారంభం
- రైతుల ఖాతాల్లోకి సొమ్ము

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకాన్ని గురువారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల రైతు వేదికల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, కలెక్టర్లు, రైతులతో వర్చువల్ విధానం (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) సీఎం మాట్లాడారు. రుణ మాఫీ పథకాన్ని పండగలా ప్రారంభించారు. జనగామ జిల్లాలోని గానుగపహాడ్ లోని రైతు వేదిక నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామాల కిరణ్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, తహసీల్దార్ వెంకన్న, మండల ప్రత్యేక అధికారులు నరేందర్, కొండల్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

- జనగామ, మన చౌరాస్తా

---



## ప్రజాసేవకు విరమణ లేదు

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- చిల్పూర్‌లో ఎంపీటీసీల పదవీ విరమణ సభ

3



## మెనూ పాటిస్తున్నారా..!

- మధ్యాహ్న భోజనంపై అధికారుల ఆరా..
- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

2

General News



# అర్హులందరికీ రుణ మాఫీ

## ▪ జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ , మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షలలోపు రైతు రుణమాఫీ పథకాన్ని అర్హులైన రైతులందరికీ వర్తింపజేస్తామని, ఇందుకు వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులతో రైతు రుణమాఫీ పథకం అమలు తీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొదటి విడత కింద 39,635 మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, అందుకుగాను మూడు నియోజకవర్గాల వారీగా రూ. 233 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొదటి విడతగా రూ.లక్ష వరకు, రెండవ విడతగా రూ. లక్ష 50 వేల వరకు, మూడవ విడతగా రూ. 2 లక్షల వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ మహాయజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా సామరస్యంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ రైతు రుణ మాఫీ వరిస్తుందని తెలిపారు. రుణమాఫీ వర్తింపచేయడంలో గతంలో రైతులు ఇతరత్రా పథకాల చేత పొందిన రుణాలకు ఎటువంటి సంబంధం లేదని, కేవలం వ్యవసాయ రుణాలకు మాత్రమే ఈ రుణ మాఫీ వర్తిస్తుందన్నారు. రుణ మాఫీ పైన బ్యాంక్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహిళా శక్తి పథకాన్ని ప్రాధాన్యతాంశంగా భావించాలన్నారు. మత్స్య శాఖ ద్వారా సుమారుగా రెండు వేల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వారికి డిఆర్డిఏ ఏపీఎంలతో కలిసి బ్యాంకర్స్ మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, పాడి, కోళ్ల పరిశ్రమ, ఆహార పదార్థాల ఉత్పత్తులు, మండలానికి ఒక మీసేవ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అలాగే సోలార్ యూనిట్స్ చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ఈ అవగాహన సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి లత, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వ్యవసాయాన్ని బలోపేతం చేస్తాం

## ▪ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం కడియం మాట్లాడుతూ రైతు రుణ మాఫీ పొందేందుకు రేషన్ కార్డ్ అవసరం లేదని, భూమి పట్టా పాస్ బుక్ ఉంటే చాలన్నారు. తమ ప్రభుత్వం మాటపై నిలిచే ప్రభుత్వమని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని, వ్యవసాయాన్ని పండుగలా జరుపుకోవాలని ఆగస్టు వరకు రూ.2 లక్షల లోపు అర్హులైన రైతులకు రుణమాఫీ తప్పక అందిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ప్రజాప్రతినిధులు సింగపురం ఇందిర, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన తయారీపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. ప్రతి గురువారం తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని పేర్కొన్నారు. ఆయన ఆదేశాలతో గురువారం జిల్లాలోని అన్ని మండలాల్లోని పాఠశాలలను సంబంధిత అధికారులు సందర్శించి మధ్యాహ్న భోజన తయారీని పర్యవేక్షించారు. మెనూ ప్రకారం వంటలను చేస్తున్నారా? లేదా? అనే అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంట గది పరిశుభ్రతను పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర వాటిని తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



# ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో వాల్ పోస్టర్‌ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫొటో టెక్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈనెల 26 నుంచి 28 వరకు నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా సీఐ, ఎస్సైలతో పాటు జనగామ జిల్లా అధ్యక్షుడు గోలి చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్, కోశాధికారి తాండ్ర ప్రవీణ్, వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, రచ్చ మోహన్, పల్లవి కృష్ణ, టౌన్ అధ్యక్షుడు వేణుమాధవ్, ఫొటో గ్రాఫర్లు భిక్షపతి, చంద్రమౌళి, ఓంకార్, దశరథ్, కృష్ణమోహన్, ముత్యాల శేఖర్, మల్లికార్జున్, ఎస్వీ శ్రావణ్ కుమార్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



Local News



# ప్రజాసేవకు విరమణ లేదు

- కష్టపడ్డ వారికే అవకాశాలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** పదవికి విరమణ ఉంటుంది తప్ప... ప్రజాసేవకు విరమణ ఉండదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవి విరమణ, వీడ్కోలు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదవి కాలం ముగిసిన ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు ప్రజల్లోనే ఉండాలని సూచించారు. తద్వారా పదవులు మళ్లీ వరించే అవకాశం ఉంటుందని తెలిపారు. డబ్బులుతో పదవులు పనులు రావని, కష్టపడ్డ వారికే అవకాశాలు వస్తాయన్న విషయం గుర్తు పెట్టుకోవలన్నారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. నియోజకవర్గంలో ఎట్టిపరిస్థితుల్లోనూ అవినీతిని సహించేది లేదన్నారు. జులై 18 రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తామన్నారు. కార్యక్రమం అనంతరం రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్, మాజీ ఎంపీపీ సరిత, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ‘మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ’

**జనగామ, మన చౌరాస్తా :** మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జనగామ జిల్లా ముఖ్య కార్యకర్తల సదస్సుకు జిల్లా ఇన్‌చార్జి మేడ స్వామి మాదిగ అధ్యక్షత వహించగా వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాల కింద కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగల న్యాయమైన డిమాండ్ అయిన వర్గీకరణ వంద రోజుల్లో చేస్తామని మాట ఇచ్చి తప్పిందన్నారు. మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిన బీజేపీపై దండోరా దరువు వేయడానికి ఆగస్టు 9న ఢిల్లీలో జరిగే మాదిగ మాదిగ ఉపకులాల మహా ధర్నాకు మాదిగలంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్, వివిధ మండలాల అధ్యక్షులు పారునంది



రమేష్, కలకోట సురేందర్, ప్యాట యాకయ్య, మహంకాళి విష్ణు, అందే రాజు, కళ్లెం రమేష్, ప్రభుదాస్, తొట్టె రవీందర్, ఎడెల్లి శ్రీను, బాస్కుల్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.




‘మన చౌరాస్తా’ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ‘మన చౌరాస్తా’ సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812


# చేనేత రుణాలు మాఫీ చేయాలి



**జనగామ, మన చౌరాస్తా :** చేనేత కార్మికులకు ముద్ర కింద తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని పద్మ వంశీ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బిర్రు ఇస్తారి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ మీద ఆధారపడే చేనేత కార్మికులు పేదరికంలో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. కుల వృత్తిని నమ్ముకున్న వారి కష్టానికి పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. తెచ్చిన అప్పులకు కట్టలేక ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలని ఆయన కోరారు.



# ఐక్యతతోనే రాజకీయ భవిష్యత్తు

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** ఐక్యతతోనే పద్మశాలీలకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పద్మశాలి సత్తా చాటాలని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల బాలరాజు నేత పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా లింగాలగణపురం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కారంపూడి చంద్రయ్య తల్లి దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్సిగేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన శక్తిగా పద్మశాలి ఉన్నారని, రాజకీయ శక్తిగా ఎదగాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, జిల్లా నాయకులు శ్యామల పరమేశ్వరి, గూడేలి సత్యనారాయణ, కారంపూడి చంద్రయ్య పాల్గొన్నారు.

# సారథి కళాకారులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న సారథి కళాకారులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని మూడవత్ సంజీవ్ నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం సారథి పేర 583 మంది ఉద్యమ కళాకారులకు ఉద్యోగం ఇచ్చి దాదాపు 9 ఏళ్లు గడించిందన్నారు. వారి రెగ్యులర్ విషయంలో అప్పటి చైర్మన్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అడ్డుపడి కళాకారుల పొట్ట కొట్టాడని ఆరోపించారు. ఇక ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి పాలనలోనైనా తమ న్యాయం జరుగుతుందని ఆశపడ్డామని, కానీ అది జరగలేదన్నారు. ఈ 7 నెలలుగా జీతాలు రాక అవస్థ పడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కళాకారులకు జీతాలు చెల్లించాలని కోరారు.

మన చౌరాస్తా
19.07.2024 శుక్రవారం




# కంగువ నుంచి క్రేజీ న్యూస్..

మన చౌరాస్తా, సినిమా : తమిళ్ స్టార్ హీరో సూర్య సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంటాయి. తెలుగులోనూ ఈ హీరోకు మంచి డిమాండ్ ఉంది. సూర్య సినిమాలు తెలుగులోనూ సూపర్ హిట్ అవుతాయి. టాలీవుడ్ లో సూర్యకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ తో పాటు అదిరిపోయే మార్కెట్ కూడా ఉంది. ఇక ఇప్పుడు కంగువ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు సూర్య. సూర్య 'కంగువ' సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యాక్షన్ డైరెక్టర్ శివ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఈ ఏడాది అక్టోబర్ 10న థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. కంగువ కథ చాలా డిఫరెంట్ గా ఉంటుందని తెలుస్తోంది. హిస్టారికల్ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సంబందించిన పోస్టర్స్, టీజర్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాలో సూర్య మూడు డిఫరెంట్ లుక్స్‌లో కనిపించబోతున్నాడని అంటున్నారు. ఈ సినిమాలో మూడు పాత్రల కోసం సూర్య తనని తాను మార్చుకున్నాడని కూడా చెప్పకుంటున్నారు. ఈ సినిమాలో ఆయన నటించిన మూడు పాత్రలు 'కంగువ' కథకు అదిరిపోయే ట్విస్ట్‌ని తీసుకువస్తుందని తెలుస్తోంది. 'కంగువ' నుండి సూర్య రెండు లుక్‌లు ఇప్పటికే రివీల్ అయ్యాయి.

epaper.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way
మన చౌరాస్తా Telugu News Channel